www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 338 | మంగళవారం, 5 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 338 | TUESDAY, MAY 5, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం: బండి

2 లో..





# బెంగాల్‌లో బీజేపీ.. తమిళనాట విజయ్..

- బెంగాల్లో మమతను మట్టి కరిపించి బీజేపీ పాగా
- అసోం, పుదుచ్చేరిలోనూ స్పష్టమైన మెజార్టీ
- కేరళలో కమ్యూనిస్టుల కోటను బద్దలుకొట్టిన యూడీఎఫ్
- తమిళనాట టీవీకే సంచలనం.. బెంగాల్‌లో ఓడిన తృణమూల్
- ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సంచలనాలు నమోదు
- తొలి ఎన్నికల్లోనే 'జననాయగన్' జయకేతనం
- 107 సీట్లతో అతిపెద్ద పార్టీగా టీవీకే అవతరణ
- సిట్టింగ్‌స్థానం కొళత్తూర్‌లో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ
- భవానీపూర్ స్థానంలో మమతకు పరాజయం
- కేరళలో లెఫ్ట్‌కు షాక్.. యూడీఎఫ్‌కు పగ్గాలు
- అస్సాంలో కమలం.. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
- భవానీపూర్‌లో మమతా బెనర్జీ ఓటమి
- సువేందు అధికారి చేతిలో 15వేలతో పరాజయం
- ఎన్నికల ఫలితాలపై.. మమత లూటీ కామెంట్స్

న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 4:


నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచ నాలను తలకిందులు చేస్తూ నటుడు విజయ్ నేతృత్వం లోని టీవీకే పార్టీ తమిళనాడులో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 234 స్థానాల్లో 107 సీట్లను గెలుచుకొని విజయ ఢంకా మోగించింది. అధికార డీఎంకే కూటమి 74 స్థానాలకు పరిమితమయ్యింది. పోటీచేసిన రెండు స్థానాల్లో విజయ్ విజయం సాధిం చగా.. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఇక, దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠకు గురిచేసిన పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కంచుకోటలో బీజేపీ కూటమి తొలిసారిగా పాగా వేసింది. మొత్తం 294 సీట్లలో 208 స్థానాలను గెలుచుకొని అధికారా న్ని చేజిక్కించుకొన్నది. భవానీపూర్ నుంచి పోటీ చేసిన మమత.. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. కేరళలో లెఫ్ట్ కూటమికి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గండి కొట్టింది. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కేరళలో.. యూడీఎఫ్ కూటమి 89 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకే పరిమితమయ్యింది. అస్సాం లో బీజేపీ ఘన విజయం సాధించింది. 126 స్థానాల్లో బీజేపీ కూటమి 102 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ కూటమి 21 స్థానాలకు పరిమితమయ్యింది. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ కూటమి మ్యాజిక్ మార్కును దాటింది.

వివరాలు 2లో..

## బెంగాల్‌లో చారిత్రక తీర్పు..

- విజయోత్సవ సంబరాల్లో మోదీ

న్యూఢిల్లీ: బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి మిగతా 2లో..



# తెలంగాణలోనూ మాదే అధికారం

- బెంగాల్ ఓటరు తీర్పు చరిత్రాత్మకం: రాంచందర్‌రావు
- రాష్ట్రంలో బీజేపికి సానుకూల ప్రభావం: కిషన్‌రెడ్డి
- విభజనవాదులకు గుణపాఠం: బండి సంజయ్
- మోదీ నాయకత్వాన్ని బెంగాల్ ఆహ్వానించింది: ఈటల రాజేందర్
- తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మోదీ సభ: ఎంపీ అరవింద్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 4:

బెంగాల్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని.. దేశంలో విభజన రాజకీయాలు చేసిన డీఎంకేకు సైతం తమిళ ఓటర్లు బుద్ధి చెప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీనే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ మిగతా 2లో..

## కేరళం ఎన్నికల్లో రేవంత్ మేనియా


- నీ పో మోనే విజయన్...
- కేరళం ప్రచారంలో రేవంత్ డైలాగ్..
- గెలుపులో కీలక పాత్ర అంటున్న కాంగ్రెస్ వర్గాలు
- కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది.. వ్యూహాత్మకంగా ప్రచార సరళి
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ప్రశంసలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 4:

'నీ పో మోనే విజయన్.. యువర్ టైమ్ ఈజ్ ఓవర్' (విజయన్.. నీ టైమ్ అయిపోయింది.. వెళ్లిపో)- కేరళం ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఓ మలయాళ సినిమా డైలాగ్ ఇది. ఈ ఒక్క డైలాగ్.. దానికి ఆ రాష్ట్ర సీఎం విజయన్ స్పందన.. రేవంత్ ప్రతిస్పందన.. కేరళ ప్రజలనే కాకుండా దేశం దృష్టినీ ఆకర్షించింది. రేవంత్ వాడిన ఆ డైలాగ్ ప్రకారమే అక్కడి ప్రజలు ఎల్డీఎఫ్ కూటమిని ఓడించి.. విజయన్‌ను గద్దె దించేశారు. కేరళం ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయంలో రేవంత్ కీలకపాత్రే పోషించారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్టార్ క్యాంపెయినర్‌గా కేరళంలో పలు రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన పాల్గొన్నారు. కేరళం కాంగ్రెస్ మ్యానిఫెస్టోనూ ఆయనే విడుదల చేశారు. తెలంగాణలో అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అక్కడి మ్యానిఫెస్టోలో చేర్చారు. దాంతో మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'కమ్యూనిస్టు విజయన్, కమ్యూనలిస్టు మోదీ మధ్య తేడా లేద'ని కేరళం ప్రజలకు రేవంత్ వివరించిన తీరు.. మోదీ, విజయన్ మధ్య రహస్య స్నేహాన్ని బట్టబయలు చేయడంలో రేవంత్ సక్సెస్ అయ్యారని, విజయన్, మోదీలను బ్రదర్స్‌గా రేవంత్ అభివర్ణించడం కూడా కేర ళం ప్రజలు హర్షించారని పేర్కొంటున్నాయి. కేరళం మాజీ సీఎంలు ఆంటోనీ, ఊమెన్ చాందీ, కరుణాకరన్‌ల గొప్పతనాన్ని, వారి పాలనలో సాధించిన విజయాలను గుర్తు చేశారంటున్నాయి. ఎల్డీఎఫ్కు ఓటేస్తే బీజేపీకి మిగతా 2లో..





## ఇంటి నిర్మాణానికి రూ.లక్ష డిమాండ్

- ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన జీహెచ్ఎంసీ ఉద్యోగిని
- జూనియర్ అసిస్టెంట్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

2 లో..



## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

- తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం
- టీఆరెఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్

2 లో..

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్
- అవినీతిని ప్రశ్నించినందుకే క్రిశాంక్ అరెస్ట్
- జైలులో బిఆరఎస్ నేతకు పరామర్శ
- ఫోన్లు ట్యాప్ అవుతున్నాయని కెటిఆర్ ఆరోపణలు



సంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-మే4:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల మిగతా 2లో..



## జవహర్ డంపింగ్ యార్డును తొలగించండి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే4:

జవహర్ నగర్ డంప్ యార్డును తరలించాలాలని సీఎం రేవంత్‌ను పలువురు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఇక్కడి చెత్తను తొలగించి చుట్టుపక్కల ప్రజలకు విముక్తి కలిగించాలన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డిని యాంటీ జవహర్ నగర్ డంప్ యార్డ్ జెఎసి కలిసింది. సీఎంను కలిసిన వా రిలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులున్నారు.

సంపుటి: 1 సంచిక: 338 వార్త వేదిక సూర్య మంగళవారం, 5 మే, 2026

## బెంగాల్‌లో చారిత్రక తీర్పు..

(మొదటి పేజీ తరువాయి)

నుంచి గంగాసాగర్ వరకు ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. మోదీ మోదీ నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. అస్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతోముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ-ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ సపోర్ట్ ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం: బండి

కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మే4:

దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటుదారులకు దారులు మసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన విడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

## కేరళం ఎన్నికల్లో రేవంత్ మేనియా

(మొదటి పేజీ తరువాయి)

వేసినట్లేనంటూ కేరళ ప్రజలకు రేవంత్ వివరించగలిగారని, దాన్ని విశ్వసించిన ప్రజలు యూడీఎఫ్వైపు మొగ్గారని కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కేరళంలో జా తీయ రహదారులు సహా పలు అభివృద్ధి పను లు నిలిచిపోయినా పినరాయి విజయన్ పట్టించుకోకపోవడం.. ఆయన హయాంలో చోటుచేసుకున్న బంగారం స్మగ్లింగ్, ఇతర కేసుల్లో ఈడీ, మోదీ పట్టించుకోకపోవడాన్ని రేవంత్ లేవనెత్తడం ద్వారా కేరళంలో ఎల్డీఎఫ్, ఎన్డీఏల మధ్య పొత్తును బయటపెట్టారని అం టున్నాయి. కాంగ్రెస్ గెలిస్తే విద్యావంతులైన కేర ళం యువతకు స్థానికంగానే ఉపాధి కల్పిస్తామని.. వారు విదేశాలకు వెళ్లకుండా చూసే బాధ్యత యూడీఎఫ్ తీసుకుంటుందనే రేవంత్ మాటలను విశ్వసించబట్టే కాంగ్రెస్‌కు ఇంత భారీ మెజారిటీ దక్కిందని పార్టీ వర్గాలు విశ్లేషి స్తున్నాయి. విజయన్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎన్నికలకు ముందు రేవంత్ రాసిన లేఖలు కేరళంలో చర్చనీయాంశమయ్యాయి.

### తెలంగాణలో మళ్లీ గెలుస్తాం: మహేశ్

కేరళంలో విజయం.. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు విజయం సాధిస్తుందన్న నమ్మకాన్ని కలిగించిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. పలువురు పార్టీ తెలంగాణ నాయకులు కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇక్కడ పాలన చూసి ఓట్లేయాలని కోరిన సంగతి గుర్తు చేశారు. టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు.

## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు: కవిత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే4:

ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆరఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులే నని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆరఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

# బెంగాల్‌లో బీజేపీ.. తమిళనాట విజయ్..



న్యూఢిల్లీ, మే4: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్‌డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరీలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు. కేరళలో పదేళ్ల తర్వాత భాజపా ఖాతా తెరచింది. నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. తమకు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, సీపీఎంలు చేసిన వ్యాఖ్యలకు ఈ ఫలితాలే సమాధానమని కాషాయ పార్టీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మడో స్థానంలో నిలిచారు. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సవిప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గ్టటెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. 2021లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో మొత్తం 140 స్థానాలు ఉండగా.. తాజా ఫలితాల్లో 102 స్థానాల్లో విజయంతో యడీఎఫ్ సెంచరీ కొట్టినట్లయ్యింది. 2021 ఎన్నికల్లో 62 స్థానాల్లో గెలిచిన ఎల్డీఎఫ్.. ఈ సారి 35కే పరిమితమైంది. ధర్మదం నుంచి పోటీ చేసిన సీఎం పినరయి విజయ్ 19,247 ఓట్ల తేడాతో గెలుపొందారు.

### బెంగాల్‌లో పాగా వేసిన బిజెపి

కోల్‌కతా: బెంగాల్ దంగల్‌లో బిజెపి గెలిచింది. అనుకున్నట్లుగానే మమతను మట్టి కరిపించింది. టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు. మొత్తం 293 స్థానాల్లో 205 స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. మమతా బెనర్జీ పార్టీ 85 స్థానాలకు పరిమితం అయ్యింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో 20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపుదార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్‌స్థాయిలో 300 ఓట్లను సవికరించగల వారికే టికెట్లు కేటాయించింది. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10'15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30'60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశిరచారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జికర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జికర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టినట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణెళి లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది.

2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు కళ్లెం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. పశ్చిమబెంగాల్‌లో మహిళా ఓటర్లను ఆకట్టుకొన్న పార్టీకే విజయం లభిస్తుంది. ఇప్పటికే టీఎంసీ నుంచి వారికి లక్ష్మీభాండార వంటి పలు పథకాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే తమ మ్యానిఫెస్టో లక్ష్యమంటూ భాజపా అగ్రనేత అమిత్‌షా ప్రకటించారు. అంతేకాదు, ప్రతి మహిళకు నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మమత సర్కారు ఇస్తున్న దానికిది రెట్టింపు. గర్భిణులకు రూ.21,000, మహిళలకు ఉచిత బస్సు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీలకు 33శాతం రిజర్వేషన్, యువతకు నెలకు రూ.3,000 భృతి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఏక మొత్తంగా రూ.15,000 మద్దతు ప్రకటించింది. వరిని క్వింటాల్ రూ.3,100కు కొనుగోలు వాగ్దానం, పీఎం కిసాన్ సమ్మాన్ నిధిలో రాష్ట్ర వాటా పెంచి రైతులకు ఏటా రూ.9,000 చెల్లించేట్లు ఇచ్చిన హామీలు ఆకర్షించాయి. త్తర బెంగాల్‌పై పట్టు బిగించి.. సహజంగానే ఉత్తరబెంగాల్‌లో భాజపాకు పట్టుంది. ఇక్కడ తేయాకు తోటల సంక్షోభంతో ఇబ్బందులు పడుతున్న రాజబోంగ్శీల సమస్యలపై పార్టీ ఈసారి దృష్టిపెట్టింది. వీరి సంఖ్య 10 లక్షలకు పైగానే ఉంటుంది. ఇక్కడ 2 శాతం ఓట్లు పెరిగినా.. ఈ ప్రాంతంలో తమ సీట్లను 40కు పైగా పెంచుకొనే అవకాశాన్ని గ్రహించి వాడుకొంది. స్వయంగా అమిత్‌షా ఈ ప్రాంతంలో ప్రచారానికి వచ్చారు.

శాంతిభద్రత, సరిహద్దుల రక్షణ విషయంలో భాజపా తనదైన శైలిలో ప్రచారం చేసింది. పార్టీ అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే 100? కంచె నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించింది. పశువుల అక్రమ రవాణా, అక్రమ చొరబాట్లను అణచివేస్తామన్న హామీలు ఓటర్లపై పనిచేశాయి. పశ్చిమబెంగాల్‌లో 'బయటవారు' అన్న ముద్ర పోగొట్టుకోవడానికి భాజపా ప్రచారంలో కూడా జాగ్రత్తలు తీసుకొంది. సువేందు అధికారి, సుకాంత్ మజుందార్, దిలీప్ ఘోష్ వంటివారిని ముందుంచి ప్రచారం చేయించింది. కీలక ప్రాంతాల్లో మాత్రం కేంద్ర నేతలే ప్రచారం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రంలో ఏకంగా 66 ర్యాలీలు చేపట్టారు. ప్రధాని మోదీ 18 కార్యక్రమాల్లో, జేపీ నడ్డా 10 ర్యాలీల్లో ప్రచారాన్ని నడిపించారు. ఇలా వ్యూహాత్మకంగా మమతను దెబ్బకొట్టారు.

### అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

గువాహటి: అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బంగ్లా చొరబాట్లకు పూర్తి అడ్డుకట్ట వేస్తామని, ఎనఆర్‌సీని కచ్చితంగా అమలవుతుందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోదీ సైతం హిమంత్ బిశ్వ శర్మ ప్రచారానికి దన్నుగా నిలవడంతో అస్సాంలో బీజేపీ తిరుగులేని విజయాన్ని మరోసారి సొంతం చేసుకుంది.

### భవానీపూర్‌లో మమతా బెనర్జీ ఓటమి

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి గట్టి షాక్ తగిలింది. ఆమె పోటీ చేసిన భవానీపూర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. 2021లోనూ మమతా బెనర్జీని సువేందు అధికారి ఓడించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ పార్టీ తృణముల్ కాంగ్రెస్ వర్గాల్నిదిగ్భ్రాంతికి గురిచేశాయి. నాలుగోసారి అధికారం దక్కించుకోవాలని ఆశించిన మమతా బెనర్జీకి ఈ ఫలితాలు పెద్ద షాకే ఇచ్చాయి. ఈ ఓటమిపై స్పందించిన ఆమె, ఇది ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చిన గెలుపు కాదని, పూర్తిగా 'లూటీ' అని ఆమె ఆరోపించారు. ఫలితాల సరళిని బట్టి మమతా బెనర్జీ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పుడు బీజేపీ కమిషన్‌గా మారిందని ఆమె ఆరోపించారు. బీజేపీ సుమారు 100కు పైగా స్థానాలను లూటీ చేసిందని, దీనిపై తాము చేసిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అనైతిక విజయమని, సెంట్రల్ ఫోర్సెస్, కేంద్ర మంత్రుల అండతో చేసిన అక్రమమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, తృణమల్ కాంగ్రెస్ మళ్లీ బలంగా పుంజుకుంటుందని మమతా బెనర్జీ ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కాగా, బెంగాల్ గడ్డపై బీజేపీ అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. తాజా లెక్కల ప్రకారం బీజేపీ 142 స్థానాల్లో విజయం సాధించి, మరో 66 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, గతేడాది బీహార్ ఫలితాల సమయంలోనే తాను చెప్పినట్లుగా 'గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందని' వ్యాఖ్యానించారు.

### కేరళలో చారిత్రాత్మక విజయం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స' వేదికగా చెప్పారు. తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. 'టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది. ఇక్కడి ప్రజల ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎప్పుడూ ముందుంటాం' అని తెలిపారు. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యడీఎఫ్ సత్తా చాటింది. 140 స్థానాలకుగానూ 102 కైవసం చేసుకుంది.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చిటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోసపుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆరఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆరఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆరఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలియజేయాలన్నారు. తహశీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.

## ఇంటి నిర్మాణానికి రూ.లక్ష డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 4:

ఇంటి నిర్మాణ అనుమతి కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగిని అవినీతి నిరోధక శాఖ అధికారులు సోమవారం పట్టుకున్నారు. రూ. లక్ష నగదు తీసుకుంటుండగా, ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. ఖైరతాబాద్ జోన్, బోరబండ సరిల్-37 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో శ్రీలత జూనియర్ అసిస్టెంట్(రెవెన్యూ/టాక్స్)గా పనిచేస్తున్నారు. ఓ ఫిర్యాదుదారుడు తన ఇంటి నిర్మాణ అనుమతికి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. ఆ ఫైలును ప్రాసెస్ చేసి అనుమతి పత్రాలు అందజేయడానికి శ్రీలత రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని బాధితుడు వాపోవడంతో, తొలి విడతగా రూ. లక్ష ఇవ్వాలని ఆమె ఒత్తిడి చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ సమీ పంలోని రత్నదీప్ సూపర్ మారెట్ వద్ద శ్రీలత ఆ నగదును తీసుకుంటుండగా, ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు పట్టుకున్నారు. ఆమె నుంచి నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు.. అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

## తెలంగాణలోనూ మాదే అధికారం..

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును అడ్డుకున్నందుకు కాంగ్రెస్‌కు, ఇండి కూటమికి మహిళలు గుణపాఠం చెప్పారని అన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మహిళలు, యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. బెంగాల్‌లో టీఎంసీ పదిహేనేళ్లుగా రాజకీయ హింసను ప్రేరేపించిందని ఆరోపించారు. ఇప్పుడు అక్కడి ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ ఏ మతానికీ, ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. బెంగాల్ విజయం స్ఫూర్తి తో తెలంగాణలోనూ ప్రధాని మోదీ నేతృత్వంలో అందరం కలిసికట్టుగా బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో బీజేపీకి సానుకూల ప్రభావం చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలోని కిషన్‌రెడ్డి నివాసంలో విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం బెంగాల్‌ను అస్తవ్యస్థం చేసిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం పెరిగిందని, సీఎంగా రేవంత్ పగ్గాలు చేపట్టాక కూడా ఈ పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని ఆయన విమర్శించారు. ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ గగ్గోలు పెట్టిన తమిళనాడు సీఎం స్టాలిన్‌తోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తల పోరాటాలు, త్యాగాలవల్లే బెంగాల్‌లో అధికారం దక్కిందన్నారు.

### తెలంగాణలో పెనుమార్పు: లక్ష్మణ్

తెలంగాణ రాజకీయాల్లో పెనుమార్పు సంభవించబోతోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాక్షస పాలన నుంచి విముక్తి కలిగిందంటూ బెంగాల్ ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వాన్ని, అభివృద్ధి మంత్రాన్ని బెంగాల్ ప్రజలు మనస్ఫూర్తిగా ఆహ్వానించారని చెప్పారు. ఇక 2028లో తెలంగాణలోనూ తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇదే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఈనెల 10న ప్రధాని మోదీ బహిరరంగ సభ నిర్వహిస్తున్నామని ఎంపీ అరవింద్ హన్మకొండలో తెలిపారు. బెంగాల్‌లాగే తెలంగాణలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.



# గట్టుప్పల్లో డబుల్ రోడ్డు మంజూరు చెయ్యాలి

## మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

గట్టుప్పల.మే4.:వార్త వేధిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రం లో డబుల్ రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో డబుల్ రోడ్డు కొరకు గతంలో ఆర్ఎండ్ బి అధికారులు సర్వే నిర్వహించారని ఇట్టి డబుల్ సిసి రోడ్డు మంజూరు కొరకు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇట్టి రోడ్డు మంజూరు కొరకు సంబంధిత జిల్లా ఆర్ఎండ్ బి అధికారులకు 8 కోట్లతో ప్రతిపాదనలు ఆర్ఎండ్ బి ఈఎన్సీ, కి పంపితే నేటి వరకు మంజూరు కాలేదని ఆరోపించారు.గ్రామంలో ఇరుకు రోడ్లతో వాహనదారులకు ఇబ్బందులు రెండు బస్సులు ఎదురెదురుగా వస్తే వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆర్ఎండ్ బి ఈఎన్సీ వద్ద పెండింగ్ లో ఉన్న ఇట్టి డబుల్ రోడ్డు ప్రతిపాదనలను మంజూరు చేయించి నిర్మాణం చేపట్టాలని అన్నారు

# మాల్ లో ఘనంగా బీల్యా నాయక్ జన్మదిన వేడుకలు

దేవరకొండ మే 4 ( వార్త వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని మాల్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, మరియు కుర్మేడ్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది

# కొండమల్లేపల్లిలో బిజెపి గెలుపు విజయోత్సవ సంబరాలు

దేవరకొండ మే 4 (వార్తా వేదిక సూర్య ):-



ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాలలో ఘన విజయం సాధించడం పట్ల దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొండమల్లెపల్లి మండలంలో కూడా బీజేపీ కార్యకర్తలు ఉత్సాహభరితంగా సంబరాలు నిర్వహించారు.

భూతరాజు భరత్ కుమార్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బాంబులు కాల్చి మిఠాయిలు పంచుకుని, పార్టీ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా తెలంగాణలో ఇదేవిధంగా అధికారంలోకొస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, గంట శీను, జహీర్, వరికుప్పల వెంకటయ్య, నెల్లికంటి గోపి, చందు నాయక్, రమావత్ విజయ్, లక్ష్మణ్ బావాజీ, నగేష్, వర్షా నాయక్, బొడ్డుపల్లి అంజి, గణేష్, పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

దేవరకొండ మే 4 ( వార్త వేదిక సూర్య ):-



పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో ని శరత్ ఫంక్షన్ హాల్ అలుగుబెల్లి గోవిందు రెడ్డి కుమారుడు లవకుశ రెడ్డి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మరియు సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ వెంకటయ్య గారు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి





## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్

చౌటుప్పల్ మే 4 వార్తావేదిక సూర్య

చౌటుప్పల్ మండలం కేంద్రంలో చిన్న కొండూరు పెద్ద కొండూరు మందల్ల గూడెం నేలపట్ల జై కేసారం ఎస్ లింగోటం పంతంగి అంకిరెడ్డిగూడెం తాళ్ల సింగారం ధర్మోజి గూడెం చౌటుప్పల్ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

మార్కెట్ దోపిడిని అరికట్టాలి

నాణ్యమైన ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేయాలి

మిల్లర్ల దోపిడిని అరికట్టాలు రైతులకు మార్కెట్లలో మంచినీళ్లు మరియు కరెంటు మరియు వాచ్మెన్ మరియు పట్టాలు ఏర్పాటు చేయాలి

ఒక్కొక్క సెంటర్లలో 70 నుండి 80 వేల బస్తాల ధాన్యం నిల్వ ఉన్నది ఇప్పటికి కొనుగోలు సెంటర్లలో ప్రారంభమైన రోజు నాటి నుండి 20 రోజులు నడుస్తున్న 2000 నుండి 3000 వరకు ధాన్యం బస్తాలు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగితే ఒక్కొక్క మార్కెట్ ధాన్యం పూర్తయ్యేసరికి మూడు నుంచి నాలుగు నెలలు సమయం పడుతున్నది కావున ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేసి రోజుకు మూడు నుంచి నాలుగు లారీల ధాన్యం కొనుగోలు జరిగినట్లయితే రైతులకు ఇబ్బంది జరగకుండా ఉంటది లేనిచో వర్షాలు పడి రైతులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తది కావున ఇట్టి సమస్యలపై రైతులు రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొట్ట శ్రీను రైతు సంఘం మండల నాయకులు ఆకుల ధర్మయ్య చప్పిడి రాఘవరెడ్డి జిఎంపిఎస్ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి మంద బుచ్చిరెడ్డి బొడ్డు అంజిరెడ్డి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదిముల్లా నందీశ్వర్ ఎలక రాజు యాదగిరి ఇట్టబోయిన శేఖర్ యాట ముత్యాలు భీమనలోని బాలరాజు చీమ

కళ్ళ రామచంద్రం సెట్టయ్య బొమ్మకంటి కృష్ణ జక్కడి గోపాల్ రెడ్డి అంజిరెడ్డి రమణారెడ్డి దేవేందర్ రెడ్డి బాల్ రెడ్డి గూడూరు బాల్ రెడ్డి పర్ని ధర్మారెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి కఠిన చర్యలు



## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 4 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లాలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్తెలిపారు. అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, బీజేపీ యువమోర్చా సభ్యులకు పశువుల అక్రమ రవాణా నిరోధంపై అవగాహన, చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, రాత్రింబగళ్లు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామని చెప్పారు.పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇది మూగజీవాల పట్ల క్రూరత్వానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పశువులను రవాణా చేయాల్సిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టూ యానిమల్స్ యాక్ట్ , గోవధ నిషేధ చట్టం, మరియు భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే అసాంఘిక శక్తులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికీ వెనుకాడమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో ప్రజలందరూ ప్రశాంతంగా జీవించేలా, సామాజిక సామరస్యాన్ని కాపాడేలా, మరియు మూగజీవాల రక్షణకు నల్లగొండ పోలీసులు నిరంతరం కట్టుబడి పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివరాం రెడ్డి,దేవరకొండ డిఎస్పీ శ్రీనివాస్ రావు,టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, సైదా బాబు, కార్పొరేటర్ వంగూరి నవ్య రాఖీ, గోసంరక్షణ సమితి సభ్యులు,బజరంగ్ దళ సభ్యులు, బి.జె.వై.ఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల



సికింద్రాబాద్, మే 04(వార్త వేదిక సూర్య)

సీతాఫలమండి ప్రాంతంలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ మరియు నామాలగుండు నెహ్రూ స్కూల్ వద్ద నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎసఐఆర్) కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల పరిశీలించారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ సమీపం మరియు నామాలగుండు నెహ్రూ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఆమె పర్యటించి, కార్యక్రమం అమలు విధానంపై ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు. పాత డేటాను ఆధారంగా తీసుకుని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వివరాలను సేకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవాలంటే ఓటరు జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని ఆమె సూచించారు. ఏవైనా లోపాలు గమనించిన వెంటనే సవరించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పించుకోవచ్చని చెప్పారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని, ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం ద్వారా ఎన్నికల సమయంలో పారదర్శకత పెరగడంతో పాటు ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాలు మెరుగుపడతాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా బి అర్ ఎస్ పార్టీ బూత్ స్థాయి నాయకులు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్ లక్ష్మి,కిరణ్, బి అర్ఎస్ నాయకులు సాయి యాదవ్, లక్ష్మి,అరుణ, తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ గ్రీవెన్స్ డే ద్వారా సత్వర న్యాయం

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 4 (వార్తా వేదిక సూర్య )

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం లో వివిధ మండలాల నుంచి వచ్చిన దాదాపు 35 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు చట్టపరంగా త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా విని వాటికి త్వరిత పరిష్కారం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పౌరుడు భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, న్యాయం మరియు వేగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అలాగే, గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతుందని, ప్రజలతో సత్సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై నిర్దిష్ట గడువులో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విజయ డెయిరీ పాల ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 4 (వార్తా వేదిక సూర్య )



ప్రభుత్వ డెయిరీ విజయ పాల ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రవీందర్ నగర్ లో విజయ తెలంగాణ డెయిరీ మిల్క్ పార్లర్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కల్తీ లేని పాల ఉత్పత్తులను తెలంగాణ విజయ డెయిరీ అందిస్తుందన్నారు. మన్నికగా ఎలాంటి కల్తీ లేకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ పాల డెయిరీ ఆహార ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరతో అందిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా పాలు,నెయ్యి ,పెరుగు,బాదం మిల్క్ ,పన్నీర్, ఐస్ క్రీములు, కోవా, వాటర్ బాటిల్ ,కీర్ మీక్స్, మిల్క్ కేక్, బట్టర్ మిల్క్, ఫుల్ క్రీం పాలు, టెట్రా మిల్క్ ,తదితర ఉత్పత్తులను డెయిరీ నుండి ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. కల్తీ లేని ఆహార ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రామగిరి అఖిల్ రావు,ఆల్లి సుభాష్ యాదవ్,అల్లి మల్లికార్జున్ యాదవ్,విజయ డైరీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్, జిల్లా డిస్ట్రిబ్యూటర్ వి. రాజేంద్రప్రసాద్ ,విజయ డైరీ నిర్వాహకులు, పి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులను పర్యేక్షించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 04(వార్త వేదిక సూర్య)



మోండా మార్కెట్ డివిజన్ ఆదయనగర్, గాసుమండిలో జరుగుతున్న సిసి రోడ్ పనులను సోమవారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పర్యేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. అనంతరం పైప్‌లైన్ ఎన్ మ్యాన్‌హోల్‌లు విరిగిపోవడంతో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నందున స్టార్మ్ వాటర్ డ్రెయిన్ మ్యాన్‌హోల్స్ మరియు మురుగునీటి మ్యాన్‌హోల్స్‌పై ఖచ్చితంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, రాహుల్, నర్సింగ్, సంగీత తదితరులు పాల్గొన్నారు



# సికింద్రాబాద్‌లో మే 10న భారీ బహిరంగ సభ

సికింద్రాబాద్, మే 04(వార్త వేదిక సూర్య)

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోని మే 10న జరగనున్న ప్రధాన మోదీ సభకు బీజేపీ నేత రామచందర్ రావు భూమి పూజ చేశారు. మోదీ సుపరిపాలనలో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ లోనూ రాజకీయ మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ చరిత్రత్మక సభకు 2 లక్షల మందికి పైగా తరలివచ్చి మోదీ కి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, డాక్టర్ కె. లక్ష్మణ్, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎంపి కొండా విశేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపి చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్. గౌతం రావు, రాష్ట్ర బిజెపి జనరల్ సెక్రెటరీ జి. భరత్ గౌడ్, బిజెపి సికింద్రాబాద్ జిల్లా మహంకాళి ప్రెసిడెంట్ శ్యాం సుందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షత ఘనంగా బీజేపీ విజయోత్సవ సంబరాలు

మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ):





దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సాధించిన విజయాల పట్ల రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. సోమవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గోల్కొండ ఇంచార్జ్ వైస్ శ్రీధర్ పాల్గొనగా, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, సోల్కర్ రెడ్డి, హరికిషన్ జి, కోరని క్రాంతి, పి. రవీందర్, వేముల మల్లేష్, బాబురావు, బాలకృష్ణ, యాదగిరి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ చారి, సరిత రెడ్డి, కవిత, యాదయ్య, విజయ్ యాదవ్, వేణుగోపాల్, శివ, జంగయ్య, షేక్ బాషాతో పాటు పలువురు స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం: రాజేంద్రనగర్ కోర్టులో సంబరాలు

మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ) :



పశ్చిమ బెంగాల్, అస్సాం మరియు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, రాజేంద్రనగర్ కోర్టు ఆవరణలో బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, న్యాయవాదులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయా రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీకి ఇచ్చిన తీర్పు దేశ రాజకీయాల్లో కీలక మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టే, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ కోర్టు ప్రాంగణంలో స్వీట్లు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేసిన న్యాయవాదులు, పార్టీ విజయాన్ని హర్షించారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ నవీన్ (వైస్ ప్రెసిడెంట్, రంగారెడ్డి అర్బన్ జిల్లా, బీజేవైఎం), శ్రీనివాస్ నాయుడు, లక్ష్మయ్య, తమ్మాలి యశ్వంత్ (అదనపు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్, క్యాట్), మధుసూదన్ రెడ్డి (స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్, రంగారెడ్డి జిల్లా), ఠాకూర్ వికాస్ సింగ్ (కేంద్ర ప్రభుత్వ కౌన్సిల్, తెలంగాణ హైకోర్టు), వినోద్ వర్మ (బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్, శంషాబాద్ మండలం), వినోద్ రాథోడ్ మరియు మందారాజు రెడ్డి (కార్యనిర్వాహక సభ్యుడు, రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్) పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్ ఎస్సీ బస్తీలో నూతన భవన నిర్మాణం

## సానుకూలంగా స్పందించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ - ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రతినిధులు



మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ) :

కిస్మత్‌పూర్ గ్రామ పరిధిలోని ఎస్సీ బస్తీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమం అవుతోంది. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, గ్రామ ప్రతినిధులు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ అధ్యక్షులు కమ్మెట అంత్తయ్య, అడ్వైజర్ మద్దూరి భగవాన్ దాస్ నాయకత్వంలో గ్రామ ప్రతినిధుల బృందం నేడు జీహెచ్ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌ను కలిశారు. ఎస్సీ బస్తీలో ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీ హాల్ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని, దీనివల్ల స్థానికులకు సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు వివరించారు. ప్రజల విజ్ఞప్తిని సావధానంగా విన్న డిప్యూటీ కమిషనర్, స్థానిక అవసరాలను గుర్తించి నూతన భవన నిర్మాణ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించినట్లు గ్రామ ప్రతినిధులు వెల్లడించారు. ఈ భవన నిర్మాణం త్వరలో చేపడితే స్థానికులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. . ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతుల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేళ అత్తాపూర్‌లో పటిష్ట నిఘా





## చెక్‌పోస్టులను తనిఖీ చేసిన ఉన్నతాధికారులు; శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ) :

బక్రీద్ పండుగను పురస్కరించుకుని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పండుగ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ, అదనపు డీసీపీ మరియు రాజేంద్రనగర్ ఏసీపీలు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక చెక్‌పోస్టులను సందర్శించారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది మోహరింపు తీరు, వాహనాల తనిఖీలు, మరియు భద్రతా నిబంధనల అమలుపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. అధికారుల సమక్షంలో సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ పర్యటన సందర్భంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు:

పండుగ నేపథ్యంలో ఎటు వంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. అక్రమ కార్యకలాపాలు, రవాణాను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి.

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుత వాతావరణంలో పండుగ జరిగేలా చూడాలి. బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవడానికి పోలీస్ యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టిందని, భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# నిర్మాణ కార్మికుల పిల్లలకు వెలుగునిచ్చే వర్క్ సైట్ స్కూల్ ప్రారంభం





## సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ చేతుల మీదుగా ప్రారంభం - చిన్నారుల భవిష్యత్తుకు భరోసా అవసరమని సీఎంసీ కమిషనర్ సృజన పిలుపు



మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ) :

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లల విద్య కోసం దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక "వర్క్ సైట్ స్కూల్"ను నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మరియు సీఎంసీ కమిషనర్ సృజన సంయుక్తంగా ప్రారంభించారు.

తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, రాజపుష్ప ప్రాపర్టీస్ భాగస్వామ్యంతో ఏర్పాటైన ఈ పాఠశాల ద్వారా వలస కార్మికుల పిల్లలకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. వివిధ రాష్ట్రాల నుండి జీవనోపాధి కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తును మెరుగుపరచడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ సందర్భంగా సీపీ డా. రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో వలస కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి పిల్లలకు రక్షణతో కూడిన విద్య అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. చిన్నారుల్లో మంచి విలువలు పెంపొందించి, వారిని గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. లేబర్ క్యాంపుల్లో సరైన మార్గదర్శనం లేకపోతే పిల్లలు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించిన ఆయన, అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. సైబరాబాద్ పరిధిలోని వందకు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న పిల్లలకు విద్య అందించేందుకు సమిష్టి కృషి అవసరమని సూచించారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ, నగర అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, కమ్యూనిటీ అభివృద్ధిని కూడా లక్ష్యంగా తీసుకుంటామని తెలిపారు. వలస కార్మికుల పిల్లలకు భద్రత, కనీస సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్‌ను శాశ్వత వ్యవస్థగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

రాజపుష్ప ఫౌండేషన్ ప్రతినిధి పుష్పలీల మాట్లాడుతూ, ప్రస్తుతం జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం రాష్ట్రాలకు చెందిన 58 మంది పిల్లలకు విద్యా సదుపాయాలు కల్పించామని తెలిపారు. విద్యాశాఖ మరియు రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఉపాధ్యా యులను నియమించినట్లు వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పాఠశాలలను విస్తరించాలని సంకల్పించారు. జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ, ప్రతి బిడ్డకు విద్య హక్కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సమగ్ర శిక్షా అభియాన్ కింద మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం అక్షయపాత్ర ద్వారా అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యాశాఖ ప్రతినిధులు, రాజపుష్ప సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు రాష్ట్రాల్లో కమలం విజయకేతనం..

## కాటేదాన్‌లో అంబరాన్నంటిన సంబరాలు

మైలర్ దేవ్ పల్లి,మే 04 ( వార్త వేదిక సూర్య ) :



పుదుచ్చేరి, అస్సాం మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయం పట్ల కాటేదాన్ బిజెపి శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయాయి. సోమవారం కాటేదాన్ బిజెపి కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ విజయఢంకా మోగించడం పట్ల కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, నవారు మురళి, నర్సిరెడ్డి, రమణ గుప్తా, బుచ్చిరెడ్డి, ఎల్వి రెడ్డి, పృథ్వీరాజ్, తలారి చిన్న శ్రీకాంత్ రెడ్డి, రమేష్, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సురేష్ యాదవ్, రాజ్ కుమార్, రామారావు, శేఖర్, కొవ్వాకుల బాబురావు, అడిగే శివ శేఖర్, అంజమ్మ, భారతి, భూషణ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం

## - మూడు దరఖాస్తుల స్వీకరణ -- రెవిన్యూ, మున్సిపల్, హౌసింగ్ సమస్యలు నమోదు

మైలర్ దేవ్ పల్లి, మే 04 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటికి పరిష్కార మార్గాలు కనుగొనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం మూడు దరఖాస్తులు స్వీకరించారు . వీటిలో రెవిన్యూ, మున్సిపల్ మరియు హౌసింగ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయి..సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరిం చాలని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయో గపడతాయని అధికారులు పేర్కొన్నారు.

# కన్నులపండువగా 'స్వరలయ' సప్తమ వార్షికోత్సవం..

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు..!

'స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ' సప్తమ వార్షికోత్సవం ఏప్రిల్ 25న వైభవంగా జరిగింది. శివకృష్ణ దేవాలయం ఫంక్షన్ హాలు వేదికగా ఆద్యంతం కన్నులపండువగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరలయ సంస్థ విద్యార్థుల సంగీత, కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆహూతులను అలరించారు. కుమారి శ్రీ విద్య పంతువరాళి రాగంలో "ఎన్నగాను రామభజన" త్యాగరాజ కీర్తనను హృద్యంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

ప్రొఫెసర్ శ్రీ బి.వి.ఎస్. చౌదరి, శ్రీమతి రాజ్యలక్ష్మి చౌదరిగార్ల సమక్షంలో జరిపిన సప్తమ వార్షికోత్సవ వేడుకకుసురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్వరలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు, గురు శేషుకుమారి సంగీత ప్రదర్శనలో ఆలపించిన త్యాగరాజ కీర్తన "ప్రక్కల నిలబడి", ఒక "మీరా భజన్", విద్యార్థులతో కలిసి చేసిన జానపద గీతం ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం గ్రేడ్, యూనివర్సిటీ కోర్సుల్లో ఉత్తీర్ణులైన సంగీత విద్యార్థులకు వీసీ నిత్యానంద రావు అర్హతా పత్రాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేషు కుమారి సంగీత ప్రస్థానాన్ని ప్రశంసించారు. 'చదివింది ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అయినా చిన్నతనం నుంచీ సంగీతం పట్ల ఉన్న ఆసక్తి, అనురక్తి కర్నాటక సంగీత రీతులను, లోతులను కొలిచేలా, సంగీత కళను భావితరాలకి అందించేలా ఆమెను నడిపిస్తున్నాయి అని ఆయన అభినందించారు. స్వరలయ విద్యార్థులు భవిష్యత్తులో కర్నాటక సంగీతరంగంలో తమవైన విజయాలు సాధించాలని నిత్యానంద రావు ఆకాంక్షించారు.

సంచిక: 338 వార్త వేదిక సూర్య హైదరాబాద్ మంగళవారం, మే 05, 2026



# ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం..

### నా రాజకీయ జీవితంలో గొప్ప విజయాలు, ఓటములు చవిచూశా..!

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి తమదే అధికారం అనుకున్న ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి చుక్కెదురైంది. ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పు ఇస్తారని ఊహించని సీఎం ఎంకే స్టాలిన్ భావోద్వేగంతో ఓటమిపై స్పందించారు. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నామని పేర్కొన్న డీఎంకే అధినేత.. టీవీకే పార్టీ పేరెత్తకుండానే విజేతలకు అభినందనలు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ పరాజయంతో కంగుతిన్న స్టాలిన్ ఎక్స్ పోస్ట్‌లో రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టిన ఆయన తమ ఐదేళ్ల పాలనలో సాధించిన ఘనతలు వివరిస్తూనే.. ఇకపై ప్రతిపక్షంగా క్రియాశీలక పాత్ర పోషిస్తామని రాష్ట్ర ప్రజలకు వెల్లడించారు.

'ప్రజల తీర్పును డీఎంకే గౌరవిస్తోంది. ఎన్నికల్లో విజేతలకు అభినందనలు. గత ఐదేళ్లలో తమిళనాడులో ఎన్నో ప్రాజెక్టులు చెపట్టాం. ప్రజలకు మంచి పాలన అందించాం. ప్రతి రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథాన నడిపాం. మా పార్టీ సాధించిన విజయాలను చూసి ఓటెయ్యాలని ఎన్నికల ప్రచారంలో అభ్యర్థించాం. ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు కొనసాగించాలనే ఉద్దేశంతోనే మేము డీఎంకేకు మరోమారు ఓటెయ్యాలని కోరాం.

ద్రవిడ మున్నేట్ర కజగం సారథ్యంలోని లౌకిక, అభ్యుదయ కూటమికి ఓటేసిన తమిళ ప్రజలకు నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. డీఎంకే పార్టీకి ఓటు వేసిన వారి కోసమే కాకుండా ఓటెయ్యని వారి కోసం కూడా మేము పనిచేశాం. రాష్ట్ర ప్రజానీకం పట్ల నేను నిజాయతీగా ఉన్నాను. నా ఆలోచనలకు తగ్గట్టుగా విధులు నిర్వర్తించాను. నా శక్తి కొద్దీ శ్రమించాను. నా ప్రియమైన కరుణానిధి కామ్రేడ్.. నా లెక్కనే ఆయన నిజాయతీగా సేవలందించారు. ఆయనను నా నుంచి వేరు చేయలేరు. ఆయనకు మనసారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

మాతో భుజం భుజం కలిపి పనిచేసిన నాయకులు, అధికారులు, శ్రామికులకు ధన్యవాదాలు. నా రాజకీయ జీవితంలో గొప్ప విజయాలు చూశా. అదే సమయంలో ఓటములను చవిచూశా. అందుకని.. నేను ఆదర్శాలు, విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తాను. అంతేతప్ప

# ఎన్నికల ఫలితాల ప్రభావం

### లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై,మే4( వార్త వేదిక సూర్య):

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఎన్నికల ఫలితాలు కూడా ప్రభావం చూపించడంతో సెన్సెక్స్ 355.90 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 77,910.75 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ కూడా 121.75 పాయింట్ల లాభంతో 24,119.30 వద్ద స్థిరపడింది. నేడు హెచ్‌యూఎల్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫినాన్స్ సంస్థల షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, ఇన్ఫోసిస్ నష్టాలను చవిచూశాయి. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.08 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 113 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 4545 డాలర్లుగా ఉంది. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర ఇప్పటికీ 100 డాలర్లకు పైనే ఉండటం, ద్రవ్యోల్బణం భయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వారం సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొనే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు


న్యూఢిల్లీ,మే4( వార్త వేదిక సూర్య):

బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,920గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,340గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,51,220గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,490గా ఉంది. రోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,69,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,69,900గా, బెంగళూరులో రూ.2,64,900గా ఉంది.

# ముత్తిరెడ్డిగూడెం శ్రీ బీరప్ప స్వామి పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-.

యాదాద్రి భువనగిరి జిల్లా ముట్టకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన బీరప్ప స్వామి పండుగ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అయిలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలసి పండుగ వేడుకల్లో పాల్గొని, వారి ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, యువత సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో



గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి బీజేపీ కౌన్సిలర్



### సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్..!

సిరిసిల్ల, మే 4 : వార్త వేధిక సూర్య

బీజేపీ కౌన్సిలర్ బోలగం వైష్ణవి నాగరాజు, పలువురు కార్యకర్తలు కేటీఆర్(ఖు=) సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో వీరిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. తెలంగాణవార్తలు



కేసీఆర్ సీఎం కాక ముందు.. కేసీఆర్ సీఎం అయ్యాక భూముల ధరలు ఎలా ఉన్నాయి? మరి.. కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు ఎలా ఉన్నాయి? అని ప్రశ్నించిన కేటీఆర్.. హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యాన్ని కడిగిపారేశారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు10వ వార్డులో ధర ఎంత ఉండే?

కేసీఆర్ సీఎం అయ్యాక ఎంత అయిందో మీకు తెలుసు. ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు ఎంత ఉన్నాయో మీరు చూస్తున్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయలేదు. 3 నెలల్లో అమలు చేస్తామన్న హామీలను 30 నెలలు అవుతున్నా అమలు చేయలేదు. తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన నిన్ను ఇప్పుడు ఏమనాలి రేవంత్ రెడ్డి?' అని కేటీఆర్ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మిడ్ మానేరు రిజర్వాయర్, మల్కాపేట రిజర్వాయర్‌లో నీరు తెచ్చి ఇక్కడ భూగర్భ జలాలను పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని పథకాలు సక్రమంగా అమలు చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మోసపోతే గోసపడుతాం అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ చెప్పినట్టే అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం మోసం చేసింది. అందరూ ఒక్కటే పని పెట్టుకున్నారు.. దోచుకో దాచుకో అన్నట్టు ఉంది ప్రస్తుతం. రానున్న రోజుల్లో కేసీఆర్ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలందరూ కంకణ బద్దులు కావాలి. నెలకు రెండున్నర వేలు ఇవ్వడం చేతగాని సీఎం.. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాడట. ఇది నమ్మొచ్చా' అని రేవంత్‌పై మండిపడిన కేటీఆర్ ఈ సందర్భంగా పోచమ్మ గుడికి సహాయం చేస్తానని, మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని 10వ వార్డుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

### సెల్ఫీలు, విశ్రాంతి కోసం ఆపడం సరికాదు

### బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు పోన్ చేయండి

### వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్,మే4( వార్త వేధిక సూర్య):

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షఖీఖీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# కేరళలో మూడు సీట్లు గెల్చుకున్న బిజెపి

తిరువనంతపురం,మే4(వార్త వేధిక సూర్య):

కేరళలో పదేళ్ల తర్వాత భాజపా ఖాతా తెరచింది. నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. తమకు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, సీపీఎంలు చేసిన వ్యాఖ్యలకు ఈ ఫలితాలే సమాధానమని కాషాయ పార్టీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మూడో స్థానంలో నిలిచారు. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గట్టెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. 2021లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో మొత్తం 140 స్థానాలు ఉండగా.. తాజా ఫలితాల్లో 102 స్థానాల్లో విజయంతో యూడీఎఫ్ సెంచరీ కొట్టినట్లయ్యింది. 2021 ఎన్నికల్లో 62 స్థానాల్లో గెలిచిన ఎల్డీఎఫ్.. ఈ సారి 35కే పరిమితమైంది. ధర్మదం నుంచి పోటీ చేసిన సీఎం పినరయి విజయ్ 19,247 ఓట్ల తేడాతో గెలుపొందారు

# ఉప ఎన్నికల్లోనూ బిజెపి హవా

### ఏడింటిలో నాలుగు కైవసం

న్యూఢిల్లీ,మే4(వార్త వేధిక సూర్య)

:దేశంలో ఐదు రాష్ట్రాలకు సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడు తున్న తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లోనూ బిజెపి సత్తా చాటింది. ఆయా రాష్ట్రాల్లో జరిగిన 7 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలూ వెలువడ్డాయి. ఈ ఏడాది జనవరిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తో సహా ఆయా సిట్టింగ్




ఎమ్మెల్యేలు మృతిచెందడం వల్ల ఈ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మహారాష్ట్రలో రాహురి, బారామతి; కర్ణాటకలో బాగల్‌కోట్, దావణగెరె సౌత్; గుజరాత్‌లో ఉమ్రత్, నాగాలాండ్‌లో కోరిడాండ్, త్రిపురలో ధర్మనగర్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. తాజాగా వీటి ఫలితాలు కూడా వచ్చేశాయి. ఈ ఏడింట్లో నాలుగు స్థానాల్లో భారతీయ జనతా పార్టీ జయకేతనం ఎగురవేయగా.. మరో మూడింట్లో కాంగ్రెస్ గెలుపొందింది. మహారాష్ట్రలో ఉన్న బారామతి అసెంబ్లీ స్థానం.. రాజకీయ పలుబడి ఉన్న పవార్ కుటుంబానికి కంచుకోట. సిట్టింగ్ ఎమ్మెల్యే అజిత్ పవార్ జనవరి 28న జరిగిన విమాన ప్రమాదంలో మరణించడంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య, నేషనలిస్ట్ కాంగ్రెస్ అజిత్ వర్గం అభ్యర్థి సునేత్ర అజిత్ పవార్ ఆ స్థానం నుంచి పోటీ చేశారు. 2,18,034 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మరో స్థానం రాహురిలో కాంగ్రెస్ అభ్యర్థి గోవింద్ మొకాతెపై 1,12,587 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి అక్షయ్ శివాజీరావ్ ఘన విజయం సాధించారు. ఇక.. కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో కాంగ్రెస్ నేత ఉమేశ్ హుళ్లప్ప మేటి 22,332 ఓట్ల తేడాతో బీజేపీపై గెలుపొందారు. బీజేపీ తరఫున చరన్‌మితత్ వీరభద్రయ్య(వీరన్న) పోటీ చేశారు. కర్ణాటకలోని దావణగెరె సౌత్‌లోనూ కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. బీజేపీ అభ్యర్థి శ్రీనివాస టి.దాసకరియప్పపై 5,708 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సమర్థ్ మల్లికార్జున విజయం సాధించారు.

గుజరాత్‌లోని ఉమ్రత్‌లో బీజేపీ అభ్యర్థి హర్షత్‌భాయ్ గోవింద్‌భాయ్ పర్మార్ 30,743 ఓట్ల తేడాతో కాంగ్రెస్ నేత భృగురాజ్ సింగ్ చౌహాన్‌పై ఘన విజయం సాధించారు. హర్షద్ పర్మార్‌కు 85,500 ఓట్లు రాగా, భృగురాజ్‌కు 54,757 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే గోవింద్ పర్మార్ మృతిచెందిన కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. అక్కడ గోవింద్ కుమారుడు, హర్షత్ భాయ్ విజయం సాధించడం విశేషం. నాగాలాండ్‌లోని కోరిడాండ్‌లో బీజేపీ అభ్యర్థి దావోచియర్ ఐ.ఇమ్‌చన్, ఇండిపెండెంట్ అభ్యర్థి తోషికాబా మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇందులో ఇండిపెండెంట్ అభ్యర్థి తోషికాబాపై 3,123 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి దావోచియర్ గెలుపొందారు. త్రిపురలోని ధర్మనగర్‌లో సీపీఐ(మార్క్సిస్ట్) అభ్యర్థి అమితాబ్ దత్తపై 18,290 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి జహర్ చక్రబరోటి విజయం సాధించారు.

సంచిక: 338 వార్త వేదిక సూర్య హైదరాబాద్ మంగళవారం, మే 05, 2026



# లంచగొండి ఉద్యోగి పట్టివేత

హైదరాబాద్,మే4(వార్త వేధిక సూర్య):
బోరబండ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. జూనియర్ అసిస్టెంట్ శ్రీలత రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డీఎస్పీ మాజిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి.

# కేరళలో చారిత్రాత్మక విజయం

## తమిళనాడు విజయంపై విజయ్‌కు రాహుల్ అభినందనలు

న్యూఢిల్లీ,మే4(వార్త వేధిక సూర్య):



కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యూడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స్' వేదికగా చెప్పారు. తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. 'టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది. ఇక్కడి ప్రజల ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎప్పుడూ ముందుంటాం' అని తెలిపారు. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సత్తా చాటింది. 140 స్థానాలకుగానూ 102 కైవసం చేసుకుంది. దీంతో పదేళ్ల తర్వాత రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టనుంది. మరోవైపు, తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే ఇప్పటివరకు 100కుపైగా స్థానాల్లో విజయం సాధించింది. పూర్తి ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.

# ముస్లింలకు రేవంత్ శుభవార్త

## హజ్ ఖర్చులను ప్రభుత్వం భరించేలా భరోసా

హైదరాబాద్,మే4(వార్త వేధిక సూర్య):
తెలంగాణ ప్రభుత్వం హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్ తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని పేద ముస్లిం సోదరులపై పడకుండా, ఆ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

## తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

## టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్



హైదరాబాద్,మే4(వార్త వేధిక సూర్య):
ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# భవానీపూర్‌లో మమతా బెనర్జీ ఓటమి

## సువేందు అధికారి చేతిలో 15వేలతో పరాజయం

## ఎన్నికల ఫలితాలపై ..మమత లూటీ కామెంట్స్




కోల్‌కతా,మే4(వార్త వేధిక సూర్య):
పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి గట్టి షాక్ తగిలింది. ఆమె పోటీ చేసిన భవానీపూర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. 2021లోనూ మమతా బెనర్జీని సువేందు అధికారి ఓడించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ పార్టీ తృణముల్ కాంగ్రెస్ వర్గాల్నిదిగ్భ్రాంతికి గురిచేశాయి. నాలుగోసారి అధికారం దక్కించుకోవాలని ఆశించిన మమతా బెనర్జీకి ఈ ఫలితాలు పెద్ద షాకే ఇచ్చాయి. ఈ ఓటమిపై స్పందించిన ఆమె, ఇది ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చిన గెలుపు కాదని, పూర్తిగా 'లూటీ' అని ఆమె ఆరోపించారు. ఫలితాల సరళిని బట్టి మమతా బెనర్జీ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పుడు బీజేపీ కమిషన్‌గా మారిందని ఆమె ఆరోపించారు. బీజేపీ సుమారు 100కు పైగా స్థానాలను లూటీ చేసిందని, దీనిపై తాము చేసిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అనైతిక విజయమని, సెంట్రల్ ఫోర్సెస్, కేంద్ర మంత్రుల అండతో చేసిన అక్రమమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్ మళ్లీ బలంగా పుంజుకుంటుందని మమతా బెనర్జీ ఆశాభావం వ్యక్తం చేశారు. అక్రమాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కాగా, బెంగాల్ గడ్డపై బీజేపీ అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. తాజా లెక్కల ప్రకారం బీజేపీ 142 స్థానాల్లో విజయం సాధించి, మరో 66 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, గతేడాది బీహార్ ఫలితాల సమయంలోనే తాను చెప్పినట్లుగా 'గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందని' వ్యాఖ్యానించారు.

# బిజెపి విజయంపై విజయవాడలో సంబరాలు

## ఇది చారిత్రాత్మక విజయమన్న కేంద్రమంత్రి వర్మ



విజయవాడ,మే4(వార్త వేధిక సూర్య):
పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చడంపై విజయవాడలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్వీట్లు తినిపించి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకోగా.. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చరిత్రాత్మకమన్నారు. అక్కడ కమ్యూనిస్టుల పాలనలో బీజేపీ నేతలపై దాడులు జరిగాయని విమర్శించారు. 2011లో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా.. 2021లో 70 స్థానాల్లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు దాదాపు రెండు వందల స్థానాల్లో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోందన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ.. అరాచకాలు, విధ్వంసకర ధోరణికి పాల్పడ్డారని, దేశ హితానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్లే మమత గెలుస్తూ వచ్చారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పథకాలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కేవలం సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి, రాష్ట్ర ప్రయోజనాల కన్నా తన స్వార్థం చూసుకున్నారని మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలింగ్ రోజు కూడా అనేక దాడులు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని కేంద్ర మంత్రి తెలిపారు. వీటిని అధిగమించి అక్కడి ప్రజలు మమత కుట్రలను తిప్పి కొట్టారన్నారు. బీజేపీపై నమ్మకంతో దాదాపు 200 స్థానాల్లో విజయం కట్టబెట్టారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లను మమతా ప్రోత్సహించడం వల్లే గెలిచారంటూ తాము చెప్పిన మాటలే ఇప్పుడు నిజమని తేలాయన్నారు. బీజేపీ అక్కడ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉందన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ జెండా రెపరెపలాటడటం ఆనందంగా ఉందన్నారు. దేశంలో ప్రజలకు ఒకే చట్టం, ఒకే జాతీయ పతాకం ఉండాలని 1951లో ఇదే వెస్ట్ బెంగాల్‌లో ఆయన ఉద్యమం చేశారని గుర్తుచేశారు. పార్టీ ఆవిర్భావం, శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సమయంలో వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడం గొప్ప విషయమని శ్రీనివాస వర్మ అన్నారు. భవిష్యత్తులో పశ్చిమ బెంగాల్ అభివృద్ధిలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. కేరళంలో బీజేపీ రెండు స్థానాలతో అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతోందన్నారు. తమిళనాడులో స్టాలిన్ పార్టీ కూడా ఓటమి దిశగా పయనిస్తోందన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందని ప్రచారం చేసిన వారిని ప్రజలే ఓడించారన్నారు. బీజేపీకి విజయాన్ని అందించిన ప్రధాని మోదీ, అమిత్ షా, ఇతర నేతలు, కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

# వడదెబ్బకు విరుగుడు

హైదరాబాద్,మే4(వార్త వేధిక సూర్య):
వేసవి తాపం రోజురోజుకూ పెరుగుతున్నది. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలై, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. ఇలాంటి సమయంలోనే అనేకమంది వడదెబ్బకు గురవుతున్నారు. ఇది అకస్మాత్తుగా వచ్చేది కాదని, మన శరీరంపై రోజువారీగా పడే వేడి ప్రభావం ఒక స్థాయికి చేరినప్పుడు అది ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ వడదెబ్బను నివారించడానికి కొన్ని సూచనలు తెలియజేస్తున్నారు.

సమయపాలన: ఎండ తీవ్రత ఎకువగా ఉండే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. పనులన్నీ ఉదయాన్నే లేదా సాయంత్రం వేళల్లోనే ముగించుకోవాలి.

జీర్ణక్రియపై శ్రద్ధ: వేసవిలో ఒకేసారి భారీగా భోజనం చేయడం ప్రమాదకరం. తకువ పరిమాణంలో ఎకువ సార్లు ఆహారం తీసుకోవాలి. భారీ భోజనం చేస్తే, శరీరం దాన్ని అరిగించడానికి రక్త ప్రసరణను పొట్ట వైపు మళ్లిస్తుంది. దీనివల్ల చర్మం ద్వారా వేడి బయటికి వెళ్లే ప్రక్రియ మందగిస్తుంది.

శరీరాన్ని చల్లబరచడం: రోజూ పది నిమిషాల పాటు చన్నీటి స్నానం చేయడం లేదా మణికట్టు, మెడ ప్రాంతాల్లో తడి గుడ్డతో తుడుచుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తక్షణమే తగ్గుతుంది.

నీళ్లు తాగే విషయంలో జాగ్రత్త: శరీరానికి నీరు అందించడంలో మనం చేసే చిన్నచిన్న తప్పులే పెద్ద సమస్యలకు దారితీస్తాయి. దాహం వేసినప్పుడు నీళ్లు తాగడం అంటే అప్పటికే మీ శరీరం 1-2 శాతం డీహైడ్రేషన్ బారిన పడిందని అర్థం. కాబట్టి దాహం వేయకముందే నీరు తాగుతూ ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఉదయం లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు చాలామందికి ఉంటుంది. కానీ, ఎండలు ఎకువగా ఉన్నప్పుడు బెడ్ కాఫీకి బదులుగా 400-500 మి.లీ. నీటిని తాగాలి. అలాగే మధ్యాహ్నం కేవలం నీరు మాత్రమే కాకుండా కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది.

చల్లటి నీళ్లు తాగుతున్నారా?
వేసవిలో ఫ్రిజ్‌లోని చల్లటి నీళ్లు తాగడం హాయిగా అనిపించినా, అది ఆరోగ్యానికి మంచిది కాదు. అధిక చల్లదనం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి, శరీరానికి నీరు అందే ప్రక్రియ ఆలస్యమవుతుంది. గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు లేదా కుండ నీళ్లు తాగడం వల్ల శరీరం త్వరగా రీహైడ్రేట్ అవుతుంది. అలాగే ఎండ తీవ్రత 38 డిగ్రీలు దాటినప్పుడు ఫ్యాన్లు కేవలం వేడి గాలినే తిప్పుతాయి, దీనివల్ల శరీరం నుంచి తేమ ఆవిరైపోతుందే తప్ప చల్లదనం లభించదు. చెమట పట్టడం ఆగిపోవడం అనేది వడదెబ్బకు అతిపెద్ద హెచ్చరిక. అలాంటి పరిస్థితి కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి. అధిక బరువు, మధుమేహం, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారిలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. అలాగే బీపీ మందులు వాడేవారు కూడా వేడికి త్వరగా ప్రభావితమవుతారు. వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలు, ఎండలో పని చేసే కూలీలు వేసవిలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

# దళపతి విజయ్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి,మే4((వార్త వేధిక సూర్య)):



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత, దళపతి విజయ్ గెలుపొందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. దళపతి విజయం సాధించడంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తమిళ ప్రజలకు సేవ చేసే దిశగా విజయ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చంద్రబాబు కోరారు. 'తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో విజయ్‌కు లభించిన అద్భుత విజయం పట్ల వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేసేందుకు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఆ రాష్ట్ర ప్రజల పురోగతి, శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడేందుకు విజయ్ చేస్తున్న కృషికి సంపూర్ణ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు.

## బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం



యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) :మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన రోడ్డుపై నిరసన ఖబర్ధార్ అయిలయ్య, బీర్ల అయిలయ్య డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. సార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్ శాఖ, ఆర్థికశాఖ, వైద్యారోగ్యశాఖ మంత్రిగా ఈ రాష్ట్రానికి సేవ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు హోదాను మరిచి, అదిష్టానం మెప్పుకోసం నోటికి వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగి నోరు జారితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఇప్పటివరకు వరిధాన్యం కొనుగోళ్లు కేంద్రాల్లో 30 శాతం వడ్లను కొనుగోలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులే కర్రకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే హరీష్ రావుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ మాజీ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, యువజన విభాగం నాయకులు ముక్కర్ల సతీష్ యాదవ్, బాలయ్య, సర్పంచ్ గడ్డం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## మోటకొండూరులో బీజేపీ విజయోత్సవాలు

**- మూడు రాష్ట్రాల్లో విజయకేతనంపై హర్షాతిరేకాలు!**

**- రాబోయేది తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారే - యెల్లంల శ్రీధర్ రెడ్డి**



మోటకొండూరు/మే 4 (వార్త వేదిక సూర్య) : పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించినందుకు గాను సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు భారీగా విజయోత్సవాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, దానికి ఈ ఫలితాలే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డ మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేయడం శుభపరిణామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడటం వల్ల ఆయా రాష్ట్రాలతో పాటు భారతదేశం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ విజయకేతనం ఎగురవేసి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్రా రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, మండల కోశాధికారి సుల్తాన్ మహేందర్ పాల్గొన్నారు. అలాగే మాజీ కోశాధికారి బాల్ద నరసింహ, బూత్ అధ్యక్షులు రేగు నాగరాజు, పీసరి వెంకటరెడ్డి, భూమండ్ల మురళి తదితరులు ఈ విజయోత్సవాల్లో పాల్గొని మిఠాయిలు పంపిణీ చేశారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయడంలోప్రభుత్వం వైఫల్యం

**- బేజాడి కుమార్ (ఏ.ఐ.కె.యం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి**



యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) : రైతులు పండించిన దాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.యం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.ఈ సందర్భ ంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ , పి ఎ సి ఎస్, స్వచ్ఛంద సంస్థలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి నిరీక్షణ చేస్తున్నారని అన్నారు. 45 డిగ్రీల ఎర్రటి ఎండలో అవస్థలు పడుతున్నారని తెలిపారు. లారీల కొరత మూలంగా అన్ని వడ్ల కొనుగోలు సెంటర్ల వద్ద 100 నుండి 1000 బస్తాల వరకు బస్తాలు నిల్వ ఉండడం జరిగింది.ధాన్యం కొనుగోలు ఆగిపోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికార యంత్రాంగం స్పందించి కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాకు రెండు నుండి నాలుగు కేజీల తరుగు తీస్తున్నారని, రైతుల వద్ద బస్తాకు రెండు లేదా నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారు.ఈ దోపిడీని అరికట్టాలని తెలిపారు. ఐకేపీ , పి ఏ సి ఎస్ , స్వచ్ఛంద సంస్థ సెంటర్స్ లల్లో కనీసం సౌకర్యాలు లేవని టెంట్, మంచినీళ్లు, మెడికల్ కిట్ తదితర వసతులుండాలని అన్నారు. అకాల వర్షాలకు తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి అప్పులపాలై పంట పండిస్తున్నారని, కనీస మద్దతు ధర లేక వ్యవసాయానికి దూరం అవుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షేభంలోకి నెట్టే మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని అన్నారు.

## బస్ షెల్టర్లు,టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి

మోత్కూరు, మే 04 ( వార్త వేదిక సూర్య ): మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన చౌర స్తాలలో బస్ సెంటర్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనురాగ్ జయంతి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డ గూడూరు గుండాల, ఆత్మకూరు(ఎం), మండలాల ప్రజలు ప్రతినిత్యం మోత్కూరు నుండి నుండి వివి ధ ప్రాంతాలకు బస్సులలో వెళ్తుంటారని, ఇక్కడ బస్ షెల్టర్లు, టాయిలెట్స్ సౌకర్యాలు లేక ప్రజలు తీ వ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రధాన చౌరస్తాలలో బస్ షెల్ట ర్లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విన్నవించగా ఆయన సానుకూలంగా నరేష్ తెలిపారు.

# సన్న వడ్ల సాగుతోనే రైతులకు మేలు

- **మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేయాలి**
- **క్వింటాల్ కు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం**
- **ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి**
- **ఏకిన్ పూర్ లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో ఏఓ నాగమణి, ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి**



కోరుట్ల, మే 04:( వార్త వేదిక సూర్య ) ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం ఏకిన్ పూర్ 6 వ వార్డులో నిర్వహించిన వ్యవసాయ అవగాహన సదస్సు విజయవంతమైంది. రైతు వారము కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడి, రాబోయే సీజన్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఏఓ నాగమణి సమావేశంలో వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ.. రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. ముఖ్యంగా 'సన్న వడ్ల' సాగుపై ఆమె ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు అదనంగా బోనస్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, సన్న రకాలు పండిస్తే రైతులకు ఆర్థికంగా గొప్ప వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతులు ధృవీకరించబడిన సన్న రకాలను మాత్రమే ఎంచుకోవాలని, నీటి వినియోగం మరియు తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. పంట కోత తర్వాత వెంటనే లోతు దుక్కి చేయడం వల్ల మొగి పురుగు నిద్రావస్థ దశ అయిన 'ప్యూప'ను



నాశనం చేయవచ్చని శాస్త్రీయంగా వివరించారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడి భూములను చౌడుబార్చుకోవద్దని, మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వేయాలని, పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుమును భూమిలోనే దున్నాలని కోరారు. ఉద్యానవన శాఖాధికారి అన్వేష్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పెంపకంపై దృష్టి సారించాలని కోరారు. "ఆయిల్ పామ్ సాగు చేస్తే 30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చు. మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా దీనికి డిమాండ్ ఉంటుంది. డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) ఏర్పాటు చేసుకునే రైతులకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలు అందిస్తోంది. దీనివల్ల నీరు ఆదా అవ్వడమే కాకుండా, ఎరువులను కూడా నేరుగా మొక్కల వేర్లకు అందించవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, అల్లం, పసుపు సాగు చేసి అదనపు లాభాలు పొందవచ్చు. పండ్ల తోటల పెంపకానికి ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం నుంచి మొక్కలు, రాయితీలు కల్పిస్తాం" అని వివరించారు. ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, సన్న వడ్లు పండించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆధునిక పద్ధతులు పాటిస్తే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఏకిన్ పూర్ వార్డు లోని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డు పరిధిలోని రైతులు అధికారుల సూచనలను పాటించి ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, అలాగే ఏఎంసీ అధికారులు వార్డు ప్రతినిధులు ఏకిన్ పూర్ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే నాకు కొండంత అండ బీర్ల అయిలయ్య

**శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) : మండలం సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి అభిషేకాలు, అర్చనలు సమర్పించి రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యం , సుఖ శాంతులు కలగాలని, ఆలేరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఆలయం లో భక్తిభావం తో పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇండ్ల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు."ప్రజల ఆశీర్వాదాలే నాకు బలం... ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## రైతులం జీవనోపాధి కోల్పోతున్నాం మా పట్టపొలాలు మాకే ఉండాలి

**- రైతు వేదిక సదస్సులో ఆందోళన చేసిన రైతులు**



మొయినాబాద్ మున్సిపాలిటీ మే 04 (వార్తా వేదిక సూర్య) పంట పొలాలను ప్రభుత్వం తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామని అజిత్ నగర్ రైతులు ఆవేదనతో రైతు వేదికలో ఆందోళన నిర్వహించారు మా పొలాలు మాకే ఉండాలని ప్రభుత్వ పరంగా పట్టాలు ఉన్నాయని ఈ పట్టాలకు రైతుబంధు తో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొంటూ ఆవేదన చేశారు సోమవారం మొయినాబాద్ రైతువేదికలో అజీజ్ నగర్ రైతులు దాదాపు 30 మంది రైతులతో పాటు నలుగురు కౌన్సిలర్లు పాల్గొని ప్రభుత్వము అజిత్ నగర్ సమీపంలో గల సర్వే నంబర్ 151.. 176 లో గల ఈ 30 మంది రైతులకు ఉన్న భూమిని కూరగాయల మార్కెట్ తో పాటు పూల మార్కెట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము కోరుచుండడంతో రైతుల ఆవేదన కూడా తెలుసుకోవాలని కోరుకుంటూ రైతు వేదికలో జరుగుతున్న రైతు వారోత్సవాల్లో అధికారుల ముందు వారి బాధలను ఆవేదాన్ని తెలియజేస్తూ కొద్దిసేపు ఆందోళన చేశారు దీంతో అధికారులు స్పందిస్తూ మీ భూములకు సంబంధించిన కేవలం నివేదిక తయారు చేయడం జరుగుతుందని మీ సమస్యలు కూడా అధికారులకు తెలియజేస్తామని తెలపడంతో రైతులు మా భూములు ఎట్టి పరిస్థితుల్లో వదిలేయడని మా జీవనోపాధి ఈ భూములపై ఆధారపడి ఉందని పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అజీజ్ నగర్ కౌన్సిలర్లు చనువల్లి అమరేందర్ రెడ్డి చాకలి యాదగిరి మంచు పోచయ్య మాణిక్యంతో పాటు రైతులు అల్లం సుధాకర్ రెడ్డి బాల్ రెడ్డి మల్లేష్ మల్లయ్య యాదయ్య యాదగిరి అంజమ్మ రైతులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతు సమస్యలపై ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



రామన్నపేట ,మే 4 (వార్తా వేదిక సూర్య) :రామన్నపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో మార్కెట్ యార్డులో రైతుల యొక్క వరి ధాన్యం నెల రోజుల నుండి కుప్పలు కుప్పలుగా పేరుకపై ఉన్నప్పటికీ మార్కెట్లో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకుండా జాప్యం చేస్తూ మిల్లర్ల దగ్గర లారీ వెళ్ళినాక మీ ధాన్యంలో తరుగు ఉంది అని క్వింటాల్కు 5 కేజీల చొప్పున కట్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేస్తూ ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ గొలుసుల సత్తయ్య పులిపలుపుల వీరస్వామి మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్కే చాంద్ మందడి సాగర్ రెడ్డి మాజీ సర్పంచులు రేఖ యాదయ్య పిట్టె కృష్ణారెడ్డి నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య బండ శ్రీనివాస రెడ్డి గంగుల రాఘవరెడ్డి బొల్లం సతీష్ బుర్ర శ్రీశైలం నక్క నరేందర్ జెట్టి శివప్రసాద్ ముక్కామల నరేందర్ కోళ్ల కిషన్ నల్ల సైదులు చిన్నపాక శ్రీనివాస్ ముక్కామల సత్తయ్య గుండు రమేష్ బత్తిని మహేష్ మద్యపురి పద్మయ్య బొడ్డుపల్లి రాజు కన్నెబోయిన వెంకటేశం రాస వెంకటేశ్వర్లు కంచి నరసింహ బొలుగుల కృష్ణ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి కోనూరు లింగస్వామి వంగాల యాదయ్య వర్కల రమేష్ సింగం రోశయ్య చొప్పరి లింగయ్య మందడి నర్సిరెడ్డి చలమల్ల బిక్షం రెడ్డి వంగాల సాయి గంగాదేవి జంగయ్య గుండాల మల్లేశం వర్కల మల్లేశం తాడూరి జంగయ్య ముక్కామల శ్రీను రైతులు పాల్గొనడం.

## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి, మే 04 (వార్తా వేదిక సూర్య) : ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ మండల ప్రథమ స్థానంలో నిలిచిన దిగోజు విష్ణు ప్రసాద్, ద్వితీయ స్థానంలో నిలిచిన యాస సుధాకర్, అలాగే ముటకొండూరు గురుకుల పాఠశాలలో చదువుతూ 577 మార్కులు సాధించిన రంగ సింధూర కు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో యువజన మండలి కార్యాలయంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మోలుగూరి రాజు, రంగ శ్రీను, దిగోజు రామకృష్ణ, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, రాగటి సత్యనారాయణ, మజ్జిగ వెంకన్న, మురారిశెట్టి సందీప్, మజ్జిగ శ్రీశైలం, నాతి రాము, లోడి రవి, చెరుకు నవీన్, యాస శ్రీకాంత్, ఎలగందుల గణేష్,లోడి నిఖిల్, లోడి మధు, పంజాల వివేకానంద, నాతి వినయ్, జెట్ట కిరణ్, లోడి మహేష్, మాద మహేష్, నాతి నవీన్, చేపూరి సాయి,మల్ల సాయి, నాతి బిక్షపతి, మల్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూరులో హిందూ సమ్మేళనం

మోత్కూరు, మే 04 (వార్త వేదిక సూర్య ) : హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు ఈ నెల 5న సాయంత్రం 6గంటలకు మోత్కూరు పట్టణంలోని సేయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమానికి హిందువులంతా కలిసికట్టుగా వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జైత్రయాత్ర

యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) : భారత దేశం లో జరిగిన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో 3 రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించినందుకు పట్టణం లో బాణసంచా పేల్చి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బెంగాల్ లో మమతా బెనర్జీ రాక్షస పాలన నేటితో అంతం అయింది. హిందువులని హింసించిన క్రూర దీదీ గద్దె దింపినందుకు హర్షిస్తున్నాం, భారత దేశం లో హిందువులకు మద్దతుగా ఉన్న పార్టీ కేవలం బీజేపీ పార్టీ మాత్రమే, ప్రపంచ స్థాయి లో దేశాన్ని నంబర్ వన్ చేసిన ఘనత ప్రధాని మోడీ గారికే చెందుతుంది, వచ్చే ఎన్నికలలో తెలంగాణ లో కూడా అధికారం లో వస్తుంది అని ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ కౌన్సిలర్ బోధ రాధ సురేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి,పట్టణ మాజీ అధ్యక్షుడు శ్యామ్, మండల మాజీ అధ్యక్షుడు సత్యం,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజూ నరేష్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, మిట్ట వీరేశం, బెలిదే అశోక్ , నంగునూరి బాలరాజు, అజయ్, బాలు, వంశీ , విజయ్,



శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 338
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
మంగళవారం, మే 5, 2026

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**మోత్కూరు, మే 04 ( వార్త వేదిక సూర్య ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని పాటిమట్ల "రైతువేదిక"కార్యాలయంలో వ్యవసాయ అధికారులు రైతుల వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ మాట్లాడుతూ మట్టి సారాన్ని అంచనా వేసి, శాస్త్రీయంగా ఎరువుల వినియోగానికి మార్గదర్శకంగా ఉండే మట్టి ఆరోగ్య కార్డు (ఎస్.హెచ్.సి) గురించి రైతులకు. వివరించారు. మట్టి పరీక్షల ద్వారా నత్రజని, పాస్ఫరస్, పొటాష్,సల్ఫర్ సూక్ష్మ పోషకాలు, ఉదజని సూచిక వంటి అంశాలను తెలుసుకొని పంటల వారిగా ఎరువుల సిఫార్సులు పొందవచ్చని అన్నారు. మట్టి నమూనా సేకరణ విధానం, సరైన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా, దిగుబడి పెంపు, వ్యయ నియంత్రణ సాధ్యమని తెలిపారు. సమగ్ర ఎరువుల యజమాన్యం పై అవగాహన కల్పిస్తూ, రసాయన, సేంద్రీయ,జీవఎరువుల సమతుల్య వినియోగం పై వివరించారు,ఎరువుల సరైన మోతాదు,సరైన సమయం,సరైన విధానం పాటించాలని సూచించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఎరువులు, విత్తనాలు సరైన ధరలో బాటులో ఉండేలా"నిగ్రాని సమితి "పాత్రను వివరించి, రైతులకు అక్రమాలు గమనిస్తే వెంటనే అధికారులకు



సమాచారం ఇవ్వాలని కోరారు. సహజ వ్యవసాయం (ఎన్ ఎమ్ ఎన్.ఎఫ్) ద్వారా రసాయన రహిత సాగు, ఖర్చుతో నుంచి దిగుబడులు సాధ్యమని, జీవామృతం, బీజామృతం వంటి స్థానిక వనరుల వినియోగంపై కల్పించారు. వరి పంటలో నాణ్యమైన సన్న రకాల ప్రోత్సాహం మార్కెట్ డిమాండ్ లో ఉన్న వివిధ రకాల సాగుపై



రైతులను ప్రోత్సహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఒక ఎకరంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తే భవిష్యత్ తరాలను ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండబోయిన సత్తయ్య, స్థానిక రైతులు బండ నర్సిరెడ్డి, మోతే రంగారెడ్డి, రచ్చ నర్మద,కురిమేటి యాదయ్య,బండి రవి, అంబటి లక్ష్మయ్య,అంబటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్ సమక్షంలో సొంతగూటిలోకి పాలడుగు సర్పంచ్ చేరిక



**మోత్కూరు, మే 04 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు సర్పంచ్ అంతటి భగవంత్ తన అనుచరులతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సమక్షంలో సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత డిసెంబర్ లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భగవంత్ సర్పంచ్ గా పోటీ చేయడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వివిధ సమీకరణలు మారి ఇతరులకు ఎమ్మెల్యే పేరు సూచించడంతో భగవంత్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఈ క్రమంలోనే భగవంత్ కు బారాస అభ్యర్థిగా పోటీ చేసిన మర్రిపల్లి శేఖర్ ఎన్నిక మధ్యలోనే స్వతంత్ర అభ్యర్థి భగవంత్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. దీంతో భగవంతు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలడుగు గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తాను 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని మళ్లీ సొంతగూటికి రావడం సంతోషంగా ఉందన్నారు. పాలడుగు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని,అందుకు ఎమ్మెల్యే ఉండాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ లో చేరానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు, మాజీ సర్పంచ్ , మర్రిపల్లి యాదయ్య,మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి.విజయోత్సవ సంబరాలు





**మోత్కూరు, మే 04 (వార్తా వేదిక సూర్య):** 5 రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 రాష్ట్రాలు పశ్చిమబెంగాల్, అస్సాం' పాండిచ్చేరి, సోమవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలల్లో బిజెపి గెలుపొందిన సందర్భంగా సోమవారం బిజెపి మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ బెంగాల్ తరహాలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి ఫలితం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, జిల్లా,పట్టణ నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి, గౌరు శ్రీనివాస్,పోచం సోమయ్య సజ్జనం మనోహర్, చేకూరు మల్లేశం ,కందుకూరి ప్రకాష్, కొత్తకొండ ఉషారాణి, యేశబోయిన రమణ, ఎడ్ల రాము బద్దం మహేందర్ రెడ్డి, దొంతరబోయిన సత్యనారాయణ, టంగుటూరి వెంకన్న,నిలిగొండ మత్స్యగిరి, పురుగులకృష్ణ, గందే ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో దళిత నాయకుడి ఘన విజయం

**- రాజకీయ సాధికారత దిశగా ఇది మొదటి అడుగు - మంద కృష్ణ మాదిగ**



**మహేశ్వరం మే 4 వార్త వేదిక సూర్య :** తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతూ, పేదల బిడ్డగా, బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన టీవీకే అధినేత విజయ్ దళపతి ఘన విజయం సాధించారు. గత 50 సంవత్సరాలుగా డీఎంకే, అన్నా డీఎంకే పార్టీలకే మద్దతు ఇస్తూ వచ్చిన ప్రజలు ఈసారి కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వడం విశేషంగా నిలిచింది. డాక్టర్ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రావు, పెరియార్ రామస్వామి, ఛత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురువు ఆశయాల స్ఫూర్తితో ఈ విజయం సాధించబడినదిగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విజయ్ దళపతికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో దళిత, పీడిత వర్గాల రాజకీయ సాధికారత దిశగా ఇది కీలక అడుగుగా ఆయన పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొంటూ సామాజిక సేవలో ముందుండిన విజయ్ దళపతి సాధించిన ఈ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావు గళ్ళ బాబు మాదిగ, మహేశ్వరం మండల ఎంఎస్పీ అధ్యక్షులు ఎర్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు వినతి

**యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) :** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఆలయ అభివృద్ధికి కొండ వెనుక భాగంలో ఉన్న భూములను ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి దేవస్థాన అభివృద్ధికి సహకరిస్తూ భూ నిర్వాసితులుగా నిలిచాము. మాకు వ్యాపారము చేయుటకు దుకాణాలు, కొండపై దేవస్థానంలో ఉద్యోగాన్ని అందిస్తారనే ఆశతో ప్రభుత్వ ఆదేశాలను విస్మరించకుండా కోట్ల రూపాయల విలువచేసే భూమలను అప్పగిం చాము, మాకు ప్రభుత్వ పరిహారం కింద తీసుకున్న భూమికి మాత్రం డబ్బులు అందజేశారు. కాని ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మేము మా కుటుంబీకులకు జీవ-నోపాధి లేకుండా పోయింది. బ్రతుకు తెరువు కోసం సొంత ఊరు విడిచి దూరంగా కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాము. మరికొందరు జీవితాన్ని కోల్పోయి మరణించిన వారు ఉన్నారు. భూములు కోల్పోయి వ్యవసాయం లేక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. మేము ఇచ్చిన భూములలో దేవస్థాన వ్రత మండపాలు, వాహన పూజ, అన్నదాన కాంప్లెక్స్, హెలిపాడ్, గోదాం, వాహనాల పార్కింగ్ వంటివి ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కలుగచేస్తున్నారు. భూ నిర్వాసితులమైన మేము రోడ్డున పడ్డాము. ఇప్పటికైనా మాపై దయతలచి యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు ఇరువైపులా ఇండ్లు దుకాణాలు కోల్పోయిన వారికి భూమిపై,ఇంటిపై వెలకట్టి ప్రభుత్వ



పరిహారంతో (డబ్బులతో) పాటుగా ఉండటానికి నివాస స్థలం, కొండ వెనుక భాగంలో దుకాణాలు ఇచ్చినట్లు, భూ నిర్వాసితులమైన మాకు, వారికిచ్చిన విధంగా కొండ వెనుక భాగంలో దుకాణాల సముదాయాలను లేదా కొండపై దుకాణాలు మరియు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. ఇట్టి వినతి పత్రం సమర్పించిన వారిలో బూడిద సురేందర్, బూడిద నాగరాజు, బూడిద, నవీన్ కుమార్ బూడిద జానీ, బూడిద నరసింహ, బూడిద రాములు, బూడిద యాదగిరి, బుగ్గ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మెన్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



**మోత్కూరు, మే 04 (వార్త వేదిక సూర్య ):** పిఎసిఎస్ చైర్మెన్ గా మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన పేలపూడి వెంకటేశ్వర్లు సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ పిఎసిఎస్ పాలకవర్గం మూడు నెలల కిందట ముగిసినప్పటికీ... రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గాలకు ఎన్నికలను నిర్వహించకపోవడంతో పాటు నామిటెడ్ పద్ధతిలోలైనా నిర్వహించక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసేంతవరకు తమనే పాలకవర్గంగా కొనసాగించాలని ఇటీవల హైకోర్టును రాష్ట్రంలో కొంతమంది పిఎసిఎస్ మాజీ చైర్మన్లు పిటిషన్ దాఖలాలు చేయగా తిరిగి హైకోర్టు తమ వాదనలు విని పాత పాలకవర్గాలను కొనసాగించుటకు అవకాశం ఇచ్చింది. దీంతో పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు అన్ని మోసపోవద్దన్నారు. రైతుల పండించిన ధాన్యం పంటకు క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం 2389 మద్దతు ధర కల్పిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం), మే 04, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ మండల ప్రథమ స్థానంలో నిలిచిన దిగోజు విష్ణు ప్రసాద్, ద్వితీయ స్థానంలో నిలిచిన యాస సుధాకర్, అలాగే ముటకొండూరు గురుకుల పాఠశాలలో చదువుతూ 577 మార్కులు సాధించిన రంగ సింధూర లకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో యువజన మండలి కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మోలుగూరి రాజు, రంగ శ్రీను, దిగోజు రామకృష్ణ, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, రాగటి సత్యనారాయణ, మజ్జిగ వెంకన్న, మురారిశెట్టి సందీప్, మజ్జిగ శ్రీశైలం, నాతి రాము, లోడి రవి, చెరుకు నవీన్, యాస శ్రీకాంత్, ఎలగందుల గణేష్,లోడి నిఖిల్, లోడి మధు,




పంజాల వివేకానంద, నాతి వినయ్, జెట్ట కిరణ్, లోడి మహేష్, మాద మహేష్, నాతి నవీన్, చేపూరి సాయి,మల్ల సాయి, నాతి బిక్షపతి, మల్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్ అయిలయ్య





**యాదగిరిగుట్ట మే 4 (వార్త వేదిక సూర్య) :** పట్టణం లోని11వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం వారికి ఇచ్చిన మాట ప్రకారం పట్టు వస్త్రాలు,యాట పొట్టేలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళలు, యువత, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పేదల ఇంటి కల నెరవేరడం ప్రభుత్వం సంకల్పబలం అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.







Printed, Published and [redacted]ned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at [redacted]RYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Na[redacted], Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**